యాబై ఏండ్లకు కలిసిన పూర్వ విద్యార్థులు

గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో 1974-75 పదో తరగతి విద్యార్థుల

సూర్యాపేటటౌన్, నవంబర్ 3 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1974-75 సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. పదో తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి 65 సంవత్సరాల వయసు పూర్తి చేసిన వారే కావడం విశేషం. 73మంది విద్యార్థులు వారి జీవిత భాగస్వాములతో కలిసి హాజరు కాగా మొత్తం 175మంది విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా జయదేవ్, డాక్టర్‌లు మొరిశెట్టి యోగి, మోత్కూరు కృష్ణ, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు, కందిబండ చంద్రశేఖర్, కట్టెకోల నర్సింహ్మాచారి, టి.నాగేశ్వర్‌రావు, వెంపటి లక్ష్మయ్య, గుండ వెంకన్న, వై.నాగేశ్వర్‌రావు, కోనం వెంకటేశ్వర్లు , పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ తన సిబ్బందితో కలసి వేడుకల్లో పాల్గొన్నారు.

10న కమ్మ సంక్షేమ సంఘం కార్తీక వనభోజనాలు

సంఘం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చిలుకూరు, నవంబర్ 3: ఈనెల 10న కోదాడలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే కమ్మ వారి కార్తీక మాస వన భోజన మహోత్సావాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. వనభోజనాల పోస్టర్ ను సంఘం బాధ్యులు ఆదివారం చిలుకూరులో ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 10న కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని వెంకటరత్నంబాబు మామిడితోటలో కార్తీక వన భోజనాలు ఏర్పాటుచేసినట్లుగా తెలిపారు. కమ్మ వారందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాస్‌రావు, సాతులూరి హనుమంతరావు, కొడారు బాబు, పొందూరి రమేష్, కొల్లు విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు కార్మికులకు బీమా కల్పించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి

కరపత్రం విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 3: ట్రాన్స్‌ఫోర్టు రంగంలో పని చేసే కార్మికుల కోసం రూ. 10లక్షల ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు చేపట్టిన ధర్నా కరపత్రాన్ని ఆదివారం నేరేడుచర్లలో విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ట్రాన్స్‌పోర్టు కార్మికులపైన పోలీసులు వేధింపులు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.12వేల ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 5న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కరీముల్లా, భాస్కర్, లారీ కార్మికులు తదితరులున్నారు.

6న పంచాయతీ కార్మికుల చలో కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి, నవంబర్ 3 : గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాలు, సకాలంలో అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మిక సమస్యల పరిష్కారానికి ఈనెల 6న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గరిడేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశంలో ఈ సందర్భంగా షేక్ యాకుబ్ మాట్లాడారు. ఎన్నకల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ సైదులు, బాలకృష్ణ, విశాఖ,గంగరాజు, సిద్దయ్య, గోపాలకృష్ణ, నరసింహా, వీరబాబు పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు

సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి, నవంబరు 3: మండలపరిధిలోని తిమ్మాపురంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు తెల్లవారుజాము నుంచి స్వామి వారిని దర్శించుకొని, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాసౌరయాగం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు సౌర ఆరాధకులు, జనార్ధన్, స్వామి, భీమ్, అంకిత్, శ్రీరామ్, పాండే, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : పీఆర్‌టీయూ

ఉద్యోగ విరమణ సభలో పీఆర్‌టీయూ నాయకులు

అర్వపల్లి, నవంబరు 3: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పీఆర్‌టీయూ జిల్లా నాయకులు అన్నారు. ఆదివారం 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత వడ్డే రవీందర్‌రెడ్డి పదవి విరమణకార్యక్రమంలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు (టీఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, నరేష్, సైదులు, పురుషోత్తం, దామోదర్‌రెడ్డి, బాలునాయక్, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగొండ.

సల్లగొండ : 9182777626	సల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపునూరి : 9182777638

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- గుంతల మయంగా మారిన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

హాలియా : మదారిగూడెం వద్ద గుంతలమయంగా మారిన రోడ్డు

హాలియా, నవంబర్ 3 : నియోజకవర్గంలోని పలు మండలాల్లోని గ్రామాల రోడ్లు గుంతల మయంగా మారడంతో ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటికి మరమ్మతులు చేపట్టక పోవడంతో ఆయా రోడ్లపై ప్రయాణం నరక ప్రాయంగా మారింది. హాలియా నుంచి వీర్లగడ్డతండా, సూరేపల్లి, చింతగూడెం, రామడుగు, యాచారం, మారేపల్లికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది. దాంతో ఈ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. గుర్రంపోడు మండలంలో పిట్టలగూడెం, చామలోనిబావి, బోడపాడు, కాల్వపల్లి, మొండిగానిగూడెం, త్రిపురారం మండలంలో రాగడప నుంచి మేగ్యతండా వరకు, అప్పలమ్మగూడెం నుంచి బడాయిగడ్డ వరకు, మారెమ్మ గుడి నుంచి త్రిపురారం చెన్నాయిపాలెం, నీలయగూడెం నుంచి రేగులగడ్డ వరకు, సత్యనారాయణపురం నుంచి గంటారావు క్యాంప్ వరకు, ముకుందాపురం నుంచి కంపసాగర్, కన్నెకల్ వరకు, కామారెడ్డిగూడెం నుంచి ముగనబావిగూడెం వరకు ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తిగా కోతకు గురై ప్రమాదకరంగా మారాయి. పెద్దవూర మండలంలోని పెద్దగూడెం స్టేజీ నుంచి కొత్తలూరు వరకు, కొత్తలూరు నుంచి అనుముల మండలం యాచారం వరకు, పోతునూరు నుంచి పోలేపల్లి వరకు, ముసలమ్మ చెట్టు నుంచి ముత్యాలమ్మగుడి తండా వరకు, తిరుమలగిరి సాగర్ మండలంలో రాజవరం, ఎల్లాపురం, చింతలపాలెం, నెల్లికల్ వరకు ఉన్న రోడ్లు కూడా గుంతల మయంగా మారాయి.

ప్రయాణం నరక ప్రాయం

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చి పోతుంటారు. ఆయా రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారడంతో వారుఏ ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా ఒళ్లు, వాహనం పూర్తిగా గుల్ల అవుతుందని స్థానికులు వాపోతున్నారు. వర్షం కురిన సందర్భాల్లో గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి అవి కనిపించక పోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సు అద్దె చార్జీల తగ్గింపు

నల్లగొండ సిటీ, నవంబరు 3 : ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇచ్చే చార్జీలను తగ్గించినట్లు నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్లె వెలుగు బస్సుకు కిలోమీటరుకు రూ.11, ఎక్స్‌ప్రెస్‌కు రూ.7, డీలక్స్‌కు రూ.8, సూపర్‌లగ్జరీ బస్సుకు రూ.6 వరకు తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమలకు, శుభకార్యాలకు బస్సులు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్తీకమాసంలో పంచారామ క్షేత్రాల దర్శనం కోసం నల్లగొండ డిపో నుంచి ప్రతి ఆదివారం రాత్రి ప్రత్యేక డీలక్స్ బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దాంతో పాటు అరుణాచలం గిరి ప్రదర్శనకు ఈ నెల 13న సూపర్‌లగ్జరీ బస్సు బయల్దేరుతుందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ప్రత్యేక బహుమతులు

నల్లగొండ సిటీ : హైదరాబాద్ నుంచి మాచర్లకు వెళ్లే డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు హైదరాబాద్ నుంచి మాచర్లకు ఉదయం 5 గంటలకు, 6:45, 7:30, 9:30,11:30కు, మధ్యాహ్నం 12 గంటలకు బస్సులు బయల్దేరుతాయని పేర్కొన్నారు. ఆయా బస్సుల్లో ప్రయాణించే మహిళలు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి నల్లగొండ డిపోలో డ్రాతీసి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులు

నిడమనూరు, నవంబర్ 3 : మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాసీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బంకాపురం(ఓసీ), మార్లగడ్డ క్యాంపు (ఓసీ మహిళ), మార్తివారిగూడెం (బీసీ మహిళ) గ్రామాల్లో డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. టెన్త్ ఆ పైన విద్యార్హత, 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారు ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని

నల్లగొండ రూరల్, నవంబర్ 3: ఈ నెల 3,4,5 తేదీల్లో మహబూబ్ నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకు నల్లగొండలోని బీసీ గురుకుల విద్యార్థిని సంతోషి ఎంపికైనట్లు పీఈటీ నాగేంద్ర తెలిపారు. ఆదివారం విద్యార్థిని ఆర్‌సీఓ సంధ్య, ఏటీపీ సంధ్యారాణి, ఉపాధ్యాయులు అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్న

చండూరు, నవంబర్ 3 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కస్తాల వెంకన్న అన్నారు. చండూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన నాయకులు ప్రభుత్వం ఏర్పాటై 300 రోజులు గడుస్తున్నా నేటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు, రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తాత్సారం చేయడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఏఎమ్మార్పీ కాల్వలో గల్లంతైన..

తండ్రీ కొడుకుల మృతదేహాలు లభ్యం

నల్లగొండ సిటీ, నవంబరు 3: కనగల్ మండలం శాబ్దుల్లాపురం గ్రామ సమీపంలో ఏఎమ్మార్పీ కాల్వలో శనివారం స్నానానికి వెళ్లి గల్లంతైన తండ్రీ కొడుకుల మృతదేహాలు ఆదివారం లభించాయి. శాబ్దుల్లాపురం గ్రామానికి చెందిన సురవరం దామోదర్ (40) ఆయన కుమారుడు ఫణీంద్రవర్మ (14) కాల్వ వద్దకు స్నానం చేసేందుకు వెళ్లారు. అయితే కొడుకు ఒడ్డున స్నానం చేస్తూ కాలు జారి కాల్వలో పడగా అతడిని రక్షించేందుకు వెళ్లిన తండ్రి సైతం కాల్వలో కొట్టుకు పోయిన విషయం విదితమే. బంధువుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారి కోసం గాలింపు జరిపినా నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఆచూకీ లభించలేదు. ఆదివారం పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టగా దామోదర్ మృతదేహం గుండ్లపల్లి వద్ద, పణీంద్రవర్మ మృతదేహం కొండడాపురం వద్ద లభించినట్లు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. వారి మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. దామోదర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉదయ సముద్రంలో..

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టులోకి శనివారం ఈతకు వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం ఆదివారం లభ్యమైనట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. అప్పాజిపేట గ్రామానికి చెందిన గుండాల శంకరయ్య(50) ఉదయ సముద్రం ప్రాజెక్టును చూసేందకు వెళ్లి ఈత కొట్టేందుకు అందులో దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొట్టుకుపోయాడు. పోలీసులు ఆదివారం గజ ఈతగాళ్ల సాయంతో మృత దేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీశైలం నుంచి సాగర్‌కు వచ్చిన లాంచీలోంచి దిగి వస్తున్న పర్యాటకులు

శ్రీశైలం నుంచి సాగర్‌కు చేరుకున్న లాంచీ

నందికొండ, సెప్టెంబర్ 3 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని లాంచీ స్టేషన్ నుంచి శనివారం ఉదయం 88 మంది ప్రయాణికులతో బయల్దేరి శ్రీశైలం వెళ్లిన లాంచి ఆదివారం సాయత్రం 4 గంటలకు 69 మందితో నాగార్జునసాగర్‌కు చేరుకుంది. రెండు రోజుల ప్రయాణంలో ప్రకృతి అందాలు, అలలపైన లాంచీ ప్రయాణం ఎంతో ఆహ్లాదాన్ని అందించాయని పర్యాటకులు తెలిపారు. నల్లమల్ల ప్రకృతి అందాలు, మత్స్యకారుల చేపల వేట దృశ్యాలు, అటవీ ప్రాణులు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని మియాపూర్ నుంచి వచ్చిన పర్యాటకుల బృందం తెలిపింది. రెండు సంవత్సరాల అనంతరం ప్రారంభమైన శ్రీశైలం లాంచీ ప్రయాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడంతో టూరిజం అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణికులకు నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు లాంచీ సౌకర్యం మాత్రమే కల్పిస్తున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకులకు గదులు, దైవదర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని టూరిజం అధికారులు తెలిపారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, నవంబర్ 3: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలు దోహదం చేస్తాయని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నా రు. ఆదివారం తన కార్యాలయంలో జేవీవీ నాయకులతో కలిసి సంబురాల పోస్టర్‌ణు ఆయన ఆవిష్కరించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి, సైన్స్‌లో ప్రావీణ్యతను పెంచడానికి, సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి జేవీవీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కోల శ్రీనివాస్, నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు బక్కా శ్రీనివాసచారి, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఉస్మాన్‌అలీ, కంచరకుంట్ల దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

సైదులు కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

చండూరు, నవంబర్ 3: మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన వట్టికోటి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (పుల్లెంల జడ్పీహెచ్ఎస్ 1998-99టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు) ఆదివారం సైదులు కుటుంబాన్ని పరామర్శించారు. రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలకూరి రమేశ్, పాలకూరి శ్రీనివాస్, బొబ్బల శేఖర్ రెడ్డి, సైదులు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

అండగా నిలిచిన స్నేహితులు

మిర్యాలగూడ, నవంబర్ 3: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పోగుల సైదులు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.4 లక్షలను సైదులు కుమార్తె పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయించి పత్రాలను కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉదయ్‌భాస్కర్, రవికిరణ్, రఘు, రామకృష్ణ, నగేశ్, రవి, నరసింహాచారి, ఏడుకొండలు, రామారావు, జనార్దన్, నాగేందర్, చంద్రశేఖర్, రాజేశ్, నరేందర్ పాల్గొన్నారు.

మంత్రుల పర్యటన నేపథ్యంలో భూ నిర్వాసితుల అరెస్ట్

పోలీసుల అదుపులో ఉన్న భూ నిర్వాసితులు

దామరచర్ల, నవంబర్ 3: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం యాదాద్రి పవర్‌ప్లాంట్ సింక్రనైజేషన్ కార్యక్రమానికి వస్తుండడంతో భూ నిర్వాసితులను పోలీసులు ముందుస్తుగా అరెస్ట్ చేశారు. మండలంలోని తాళ్లవీరప్పగూడెం, దామరచర్లకు చెందిన సుమారు 15 మందిని ఉదయాన్నే పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మంత్రుల పర్యటన ముగిసిన అనంతరం వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు మాట్లాడుతూ పవర్‌ప్లాంట్ కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, భూములకు నష్టపరిహారం కూడా ఇంకా చెల్లించలేదని, సమస్యలపై మంత్రులను నిలదీస్తామనే భయంతో నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రాయికింది కోటయ్య, బూర వెంకన్న, శివ, గురమూర్తి, శ్రీను, ఫణీంద్ర, లక్ష్మీనారాయణ, మామిడి వెంకన్న, ఆంగోతు రవీందర్, కొండారపు నాగేశ్వర్‌రావు, ఎస్‌కే రఫీ ఉన్నారు.

హెచ్ఎంటీ ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

రైస్‌మిల్లు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నిడమనూరు, నవంబర్ 3 : హెచ్ఎంటీ రకం ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శాఖాపురం గ్రామ రైతులు ఆదివారం స్థానిక రాఘవ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. హెచ్ఎంటీ రకం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. మిల్లు ఎదుట బైఠాయించి రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ జోజి అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ జె.గోపాల్‌రావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రైతులు, మిల్లు యజమాని రాయపాటి పేరయ్యతో చర్చలు జరిపారు. శాఖాపురం గ్రామంలో పండించిన వరి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా మిల్లర్ పేరయ్య మాట్లాడుతూ గత ఏడాది హెచ్ఎంటీ ధాన్యం 3 వేల క్వింటాళ్లు కొనుగోలు చేశామని, ఎగుమతికి డిమాండ్ లేక పోవడంతో మిల్లులో నిల్వ ఉంచి నష్టపోయామని తెలిపారు. దాంతో ప్రస్తుతం కొనుగోలు చేయలేనని తేల్చి చెప్పారు. అయితే శాఖాపురంలో పండించిన సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే మిల్లులకు వాటిని ఎగుమతి చేసేలా చూడాలని ఎస్ఐ కోరడంతో ఆయా మిల్లు యజమానులతో చర్చించి చెబుతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు తూటి భిక్షంరెడ్డి, చిన్నాల వెంకటయ్య, మోసాల శ్రీను, జెర్రిపోతుల దేవయ్య, పోలెపల్లి ఇసాకు, గంటా శ్రీను, వల్లపుదాసు లక్ష్మీనర్సయ్య, ఉమ్మడి పాపిరెడ్డి, ఆరాల ఇంద్రయ్య, పొలగాని మహేశ్, ప్రభాకర్, గంటా పెద్ద లింగయ్య, చింతల వెంకటయ్య పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించటంలో ప్రభుత్వాలు విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

చిట్యాల, నవంబర్ 3 : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. ఆదివారం చిట్యాలలో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిట్టా సరోజ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, మేడి సుగుణమ్మ, అయితరాజు యాదయ్య, వెంకన్న, అర్జున్, స్వామి పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

చిట్యాల : మండలంలోని వెల్మినేడు గ్రామంలోని వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేశ్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్‌కు మరమ్